VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 05 జూన్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 339


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



'పట్టభద్రుల' ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు.. కౌంటింగ్

# కాంగ్రెస్, భాజపాలకు ఎనిమిదేసి స్థానాలు

- పోరాడిన జాతీయ పార్టీలు
- హైదరాబాద్ లోక్‌సభ నుంచి ఐదోసారి అసదుద్దీన్ ఎన్నిక
- ఒక్క సీటు కూడా సాధించలేని గులాబీ పార్టీ
- ఉత్తర తెలంగాణ, హైదరాబాద్, శివార్లలో బీజేపీ హవా
- దక్షిణ తెలంగాణపై పట్టు నిలుపుకొన్న హస్తం పార్టీ
- ఐదుగురు సిట్టింగ్ ఎంపీల ఓటమి..
- తొలిసారిగా ఎన్నికైన 8 మంది




**హైదరాబాద్:** రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాల్లో విజయం సాధించాయి. హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఎంఐఎం నిలుపుకొంది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కూడా సాధించలేకపోయింది. ఈ ఎన్నికల్లో వివిధ పార్టీల తరఫున మొత్తం 9 మంది సిట్టింగ్ ఎంపీలు పోటీచేయగా.. వారిలో ఐదుగురు ఓటమి పాలయ్యారు. ఓడినవారిలో నామా నాగేశ్వర్‌రావు, మాలోతు కవిత, రంజిత్‌రెడ్డి, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీబీ పాటిల్ ఉన్నారు. అసదుద్దీన్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అరవింద్ మాత్రమే తమ సీట్లను నిలుపుకొన్నారు. ఇక ఈసారి 8 మంది తొలిసారి ఎంపీగా గెలిచి రాష్ట్రం నుంచి లోక్‌సభలో అడుగుపెట్టబోతున్నారు.

దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పట్టు..

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ దక్షిణ తెలంగాణ ప్రాంతంలో తన పట్టును నిలుపుకోగా.. ఉత్తర తెలంగాణలో బీజేపీ సత్తా చాటింది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఉన్న మొత్తం 5 లోక్‌సభ సీట్లనూ కాంగ్రెస్ గెలుచుకుంది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని నాలుగు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ మూడింటిని గెలుచుకుని ఆ ప్రాంతాల్లో ఆధిపత్యం చాటింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎంఐఎం అధినేత, సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వరుసగా ఐదోసారి విజయం సాధించడంతో పాత నగరంపై ఆ పార్టీ పట్టు నిలుపుకొంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో రెండేసి చొప్పున మొత్తం ఆరు లోక్‌సభ సీట్లు ఉండగా.. కాంగ్రెస్, బీజేపీ చెరో మూడు సీట్లను దక్కించుకున్నాయి. అదీ ప్రతి జిల్లాలో చెరో సీటు సాధించడం గమనార్హం. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని రెండు సీట్లనూ బీజేపీ కైవసం చేసుకుంది. పట్టుపెంచుకున్న ఇరు పార్టీలు.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 4 స్థానాలను గెలిచిన బీజేపీ.. ఈసారి తన బలాన్ని 8 సీట్లకు పెంచుకుంది. కాంగ్రెస్ కూడా 3 సీట్ల నుంచి 8 సీట్లకు బలాన్ని పెంచుకుంది. గత ఎన్నికల్లో 9 సీట్లు గెలిచిన బీఆర్ఎస్ ఈసారి ఖాతా తెరవలేకపోయింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి.. ఆ ఎన్నికల్లో కేవలం 8 అసెంబ్లీ స్థానాలే గెలిచిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో గట్టిపోటీ ఇచ్చి సమ ఉజ్జీగా నిలిచింది. అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఒక్క లోక్‌సభ సీటు గెలవలేదు.

నల్లగొండ: రికార్డు స్థాయి మెజారిటీ

నల్లగొండ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ తమ పట్టు నిలుపుకొంది. కౌంటింగ్ ఆద్యంతం ఆ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్‌రెడ్డి స్పష్టమైన ఆధిక్యత చూపారు. చివరికి ఏకంగా రికార్డు స్థాయిలో 5,59,906 ఓట్ల మెజారిటీ సాధించారు. తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రెండో స్థానంలో నిలిచారు. భువనగిరి: అంతా తొలిసారి ఎంపీలే.. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో తమకు ఉన్న పట్టును కాంగ్రెస్ పార్టీ మరోసారి నిలుపుకొంది. భువనగిరి లోక్‌సభ స్థానంలో ఆ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమీప బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,170 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి తొలిసారి లోక్‌సభలోకి అడుగుపెట్టబోతున్నారు. ఈ సెగ్మెంట్‌లో ఇంతకు ముందు ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బూర నర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా తొలిసారిగా ఎంపీలు అయినవారే కావడం విశేషం.

# మూడోసారి అధికారం కమలదళానిదే

- సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!
- 300 మార్క్ సీట్లలో ఆధిక్యం
- పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
- గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
- రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
- బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ
- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
- బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
- నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
- ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ
- స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ అడుగులు



2లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటే..



**హైదరాబాద్:** గత భారాస ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లనూ ట్యాప్ చేయడంపై మంగళవారం హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సాధారణ అంశం కాదని వ్యక్తిగత గోప్యతలోకి చొరబాటేనని పేర్కొంది. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. అంతేకాకుండా జాతీయ భద్రతకు చెందిన అంశంగా పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. 4 వారాల్లోగా పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. సస్పెండ్ అయిన ఎస్‌బీఐ అదనపు ఎస్పీ భుజంగరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులు, ప్రైవేటు వ్యక్తులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నిఘా విభాగం అదనపు డీజీపీ తదితరులకు నోటీసులు జారీచేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరముందంటూ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ జి.ప్రవీణ్‌కుమార్‌ను ఉద్దేశించి పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ దీంతో ఏకీభవిస్తూ ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తోందని తెలిపారు.

# బెంగాల్‌లో మమతా బెనర్జీ దే హవా

### బీజేపీ హవాకు దీదీ అడ్డుకట్ట

**ఏకపక్షంగా దూసుకుపోతున్న తృణమూల్ కాంగ్రెస్**

**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకుపోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం,





## జనం మెచ్చిన జట్టు... జగమే మురిసేట్టు..

## ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

- భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ
- ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

2లో



## బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ

- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- దేశ రాజకీయాలను గమనిస్తున్న నితీశ్

2లో



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
తెలంగాణ
2
బుధవారం 05 జూన్ 2024

# ప్రజలు ఎవరికీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు

న్యూఢిల్లీ:లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు మోదీని ఓడించారని తేల్చి చెప్పారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని అన్నారు. మోదీ, అమిత్‌షాలు వ్యవస్థల్ని గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఎన్నిల్లో మోదీతో పాటు అదానీ కూడా ఓడిపోయారని సెటైర్లు వేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేసినట్టు స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఐకమత్యంతో పని చేసిందని వెల్లడించారు. బీజేపీతో పాటు ఎన్నో సంస్థలతో పోరాడామని రాహుల్ వివరించారు. ఈ ఎన్నికల్లో మేం పోరాడింది కేవలం బీజేపీతోనే కాదు. ఎన్నో సంస్థలతో పోరాటం చేయాల్సి వచ్చింది. ఈ దేశ వ్యవస్థతో పోరాటం చేశాం. సీబీఐ,ఈడీ దర్యాప్తు సంస్థలతోనూ పోరాటం చేశాం. ఈ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా తమ గుప్పిట్లో పెట్టుకుని ఆడించారు. దేశ ప్రజలు మోదీని ఓడించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదు'

బీజేపీ అహంకారంతో రాజ్యాంగ వ్యవస్థను దెబ్బతీసింది. దేశానికి ఇండియా కూటమి కొత్త విజన్ ఇచ్చిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడారు.

బీజేపీ నేతలు పార్టీలను విడదీసి సీఎంలను జైలులో పెట్టారని విమర్శించారు. మోదీ,అదానీల మధ్య ఉన్నది అవినీతి బంధం అని ఆరోపించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# మూడోసారి అధికారం కమలదళానిదే

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.

కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.



ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ–టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ–టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13–14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253–254 సీట్లు వచ్చి చేరుతాయి. హైదరాబాద్: రాష్ట్రంలో హోరాహోరీగా సాగిన లోక్‌సభ ఎన్నికల పోరులో కాంగ్రెస్, భాజపాలు సమానంగా సీట్లు దక్కించుకున్నాయి. 17 స్థానాలకు గాను కాంగ్రెస్ ఎనిమిది, భాజపా ఎనిమిది చోట్ల విజయం సాధించగా.. ఎంఐఎం హైదరాబాద్ నియోజకవర్గంలో తిరిగి తన పట్టును నిలుపుకొంది. దశాబ్దకాలం పాటు రాష్ట్రంలో అధికారంలో ఉండి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన భారాస తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఖాతా తెరవకపోగా, రెండు దశాబ్దాల తర్వాత మొదటిసారి లోక్‌సభలో ఆ పార్టీ ప్రాతినిధ్యం కోల్పోయింది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాలను గెలిచిన భాజపా ఇప్పుడు ఎనిమిదింటిని దక్కించుకొని బలాన్ని గణనీయంగా పెంచుకొంది. గత ఎన్నికల్లో గెలిచిన నాలుగింటితో పాటు మరో నాలుగు చోట్ల నెగ్గింది. కాంగ్రెస్ బలం మూడు నుంచి ఎనిమిదికి పెరిగింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరి లోక్‌సభ స్థానాన్ని కోల్పోయింది. కాంగ్రెస్, భాజపాలకు సమానంగా సీట్లు వచ్చినా ఓట్ల శాతంలో కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40.10 శాతం ఓట్లు రాగా, భాజపాకు 35.08 శాతం, భారాసకు కేవలం 16.68 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. భారాస ఓటు భాజపాకు గణనీయంగా మళ్లినట్లు ఫలితాలను బట్టి స్పష్టమవుతోంది. కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల కంటే ఓటు శాతాన్ని పెంచుకున్నా, భారాస గణనీయంగా కోల్పోయిన ఓటు భాజపాకు లాభించింది. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, భువనగిరి, నాగర్‌కర్నూల్, జహీరాబాద్, పెద్దపల్లి స్థానాలను కాంగ్రెస్‌బీ సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ స్థానాలను భాజపాబీ హైదరాబాద్‌ను ఎంఐఎం దక్కించుకున్నాయి. భాజపా నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పోటీ చేసిన మరో ఇద్దరు సిటింగ్ ఎంపీలు గెలుపొందారు.

# ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**ముంబై:** ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిల మధ్య హోరాహోరీ పోరుతో సోమవారం స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఎగ్జిట్ పోల్స్‌తో దూసకుపోయిన మార్కెట్లు ఇప్పుడు ఢమాల్ మన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్ర ఒడిదుడుకులతో సాగుతూ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు మిగిల్చాయి. అంచనాలకు విరుద్ధంగా ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య భీకర పోరు సాగుతుండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది. మదుపరుల ఊగిసలాట మధ్య

మార్కెట్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 5000 పాయింట్లుపైగా కుప్పకూలింది. పలు కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. స్టాక్ మార్కెట్ల పతనంతో ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల విలువైన సంపద ఆవిరైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య స్టాక్ మార్కెట్‌లో భారీ సందడి నెలకొంది. దీంతో స్టాక్ మార్కెట్‌లో రికార్డు పతనం ప్రభావం బంగారం, వెండి ధరలపై కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో గందరగోళం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకున్నారు. ఈ

నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో ఈరోజు ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధర దాదాపు రూ.500 పెరిగింది. దీంతో ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,950గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.73,020కి పెరిగింది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.72,870కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ. 66,800కి చేరింది. మరోవైపు వెండి రేటు కూడా 500 రూపాయలు పెరిగింది. దీంతో నేడు ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.94,000కు చేరుకుంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 98500, ముంబైలో కిలో వెండి ధర రూ. 94,000, చైన్నైలో కిలో వెండి ధర రూ. 98500, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 94000, కేరళలో కిలో వెండి ధర రూ. 98,500కు చేరింది. అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆధారంగా బంగారం ధర ప్రతిరోజూ నిర్ణయించ బడుతుంది. అందుకు తగ్గట్టుగానే గత కొన్ని నెలలుగా బంగారం ధరల్లో మార్పు కనిపిస్తోంది. చైనా, రష్యా, సహా పలు దేశాలు డాలర్ల బదులు బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వల్ల బంగారం ధర పెరుగుతూ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బంగారం ధర పెరగడంతో మధ్యతరగతి, నగల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

# బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ



పాట్నా బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ–టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ–టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే

అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి. కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13–14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253–254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

**అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం**

**విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం**

**లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన**



హైదరాబాద్,: లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.


# తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

## జూన్ 12న ఫలితాలు విడుదల

**హైదరాబాద్:** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు.కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షలో పేపర్–1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్–2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

## ఘోర పరాజయంపై ఆత్మవిమర్శ చేసుకుంటాం

**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఊహించని రీతిలో వైసీపీ ఘోర పరాజయం పాలైంది..! వైనాట్ 175 అన్న వైసీపీ ఇప్పుడు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యింది..! బహుశా ఇంత దారుణంగా అధికార పార్టీ ఓడిపోతుందని వైసీపీ కలలో కూడా ఊహించి ఉండదేమో.! ఈ ఓటమిని ఆ పార్టీ కార్యకర్తలు, వీరాభిమానులు.. వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం ఈ ఓటమిపై పార్టీ నేతలు స్పందించలేని పరిస్థితి నెలకొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకూ కేవలం నలుగురంటే నలుగురు అభ్యర్థులు మాత్రమే గెలవడం గమనార్హం. ఇవన్నీ ఒక ఎత్తయితే కడప జిల్లాలో మూడు సీట్లకే వైసీపీ పరిమితం కావడం.. అందులోనూ జగన్ ఒక్కరు కావడమేంటి..? అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి. ఇక ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే టీడీపీ క్లీన్ స్వీప్ చేసేసింది.



# కడప జిల్లాలో వైకాపాకు ఘోర పరాజయం

**కమలాపురంలో ఓటమి చెందిన మేనమామ**

**పట్టున్న సీట్లన్నీ కూటమి నేతల పరం**

**కడప:** కడప జిల్లాలో వైఎస్ జగన్‌కు ఘోర పరాభవం మిగిలింది. కడప అంటే వైయస్ ఫ్యామిలీ.. వైయస్ ఫ్యామిలీ అంటే కడప. అలాంటి జిల్లాలో తాజా ఎన్నికల ఫలితాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లెక్కలు ఒక్కసారిగా మారిపోయాయి. జిల్లాలోని పలు కీలక అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అధిక్యంలో దూసుకు పోయింది. కమలాపురం నుంచి బరిలో దిగిన సీఎం వైయస్ జగన్ సొంత మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ఓటమి పాలయ్యారు. దీంతో సొంత మేనమామను సైతం సీఎం వైయస్ జగన్ గెలుపించుకో లేకపోయారనే చర్చ నడుస్తుంది. మరోవైపు కడప ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి మాధవీ రెడ్డి విజయం సాధించారు. అలాగే ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి, కమలపురం టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఇక రైల్వే కోదూరులో 13 రౌండ్ల కౌంటింగ్ ముగిసినప్పటికి జనసేన అభ్యర్థి అధిక్యంలో కొనసాగుతున్నారు. ఇంకోవైపు బద్వేల్, పులివెందుల, రాజంపేట, రాయచోటిలో మాత్రం వైసీపీ అభ్యర్థులు ప్రస్తుతం అధిక్యంలో ఉన్నారు. అయితే మరికొన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సరికి ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలున్నాయనే ఓ చర్చ సైతం సాగుతుంది.

# ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 4**



పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గంలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను డిచ్పల్లి మండలం నడిపల్లిలోని సీఎంసీ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, లలిత్ కుమార్ లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికే పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 29 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలో పూర్తి చేయగా, బోధన్ 14 రౌండ్లు, నిజామాబాద్ అర్బన్ 15 రౌండ్లు, నిజామాబాద్ రూరల్ 15 రౌండ్లు, బాల్కొండ 14 రౌండ్లు, కోరుట్ల 15 రౌండ్లు,

జగిత్యాల 15 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎం.పీ ధర్మపురి అరవింద్ కు పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 592318 ఓట్లు వచ్చాయని, రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవం రెడ్డికి 483077 ఓట్లు పోల్ అయ్యాయని వివరించారు. దీంతో బీజేపీ అభ్యర్థి అరవింద్ 109241 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని కలెక్టర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కు 102406 ఓట్లు వచ్చాయని తెలిపారు. నోటాకు 4440 పోల్ అయ్యాయని, మొత్తం 7780 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 414 ఓట్లు వివిధ కారణాల వల్ల చెల్లుబాటు కాలేదని వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

కాగా, రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏ.డీ.ఈ తోట రాజశేఖర్ నేతృత్వంలో ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.



# జహీరాబాద్ "హస్తగతం".

**- ఎంపీగా సురేష్ షెట్కర్.**



వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జూన్ 4: జహీరాబాద్ పార్లమెంట్ స్థానంను ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు పట్టం కట్టారు. 47 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో సురేష్ షెట్కర్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ బిబి పాటిల్ కు 4,76,023 ఓట్లతో రెండవ స్థానంలో నిలవగా, కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు 5,23,919 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ 1,71,412 ఓట్లతో మూడవ స్థానానికి పరిమితం అయ్యారు. ఎంపీగా సురేష్ షెట్కర్ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తన గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, నియోజకవర్గం ప్రజలకు సురేష్ షెట్కార్ కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్యాల సాధనకు "ఇంటర్" విద్యనే ప్రధానం.



"సత్యశోధక్" ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య. ఇంటర్మీడియట్ రాష్ట్ర టాపర్లుగా "సత్యశోధక్" పూర్వ విద్యార్థినులు.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, జూన్ 4:**

విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని నిర్దేశించేది, జీవిత లక్ష్యాలను సాధించేందుకు ఇంటర్ విద్యనే ప్రధానమని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సత్య శోధక్ పూర్వ విద్యార్థినిలు బి. శ్రీనిధి, యస్. స్నేహిత రెడ్డి లను మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యంతోపాటు కృషి, పట్టుదల, ఆత్మ విశ్వాసం, దృఢ సంకల్పంతో విద్యాభ్యాసం చేస్తే గొప్ప స్థాయికి చేరవచ్చన్నారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు సురేందర్, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య "పోరాటం" వల్లే "బీడి" వేతనాల పెంపు.





**వేగుచుక్క న్యూస్, నిజాంపేట్, జూన్ 4**





**తెలంగాణ బహుళజన బీడీకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు బిఎల్ టీయూ నాయకులకు ప్యాకర్లు ఘనంగా సన్మానం.**

బీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరి ఐక్య పోరాటం వల్లే యాజమాన్యాలు దిగి వచ్చి వేతనాలు పెంచారని తెలంగాణ బహుళజన బీడీకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు అన్నారు. నిజాంపేట్ మండల కేంద్రంలో గల ఎంఎస్ లంగర్ బీడీ సెంటర్ లో మంగళవారం బీడీ ప్యాకర్లు, బుర్ర కార్మికులు వేతనాల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేతనాల పెంపు కోసం పోరాడిన తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం(బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. ఆంజనేయులు ను కార్మికులు ఘనంగా సన్మానించారు. అనంతరం దేశాయి బీడి కంపెనీ ప్యాకర్లు సైతం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుళజన బీడీకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమ లో పనిచేస్తున్న దాదాపు 8 లక్షల మంది బీడీ కార్మికులకు, బీడీ ప్యాకర్లకు, బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులు, బుర్రలు పెట్టె కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి, మూల వేతనాలు పెంచాల్సి ఉందన్నారు. గత ఒప్పందం ఏప్రిల్ 31ముగిసిందన్నారు. దీనితో తమ సంఘంతో పాటు ఇతర కార్మిక సంఘాలు వేతనాల పెంపు కోసం యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. స్పందించిన బీడీ యాజమాన్యం మే 25న హైదరాబాద్ లో సుమారు 7 గంటల పాటు చర్చలు జరిపి వేతనాలు పెంచడం జరిగిందని వివరించారు. బీడీ కార్మికులకు వెయ్యి బీడీ కార్మికులకు, ప్రస్తుతం ఉన్న వేతనం రూ" 4-25 పైసలు, బీడీ యాజమాన్యం పెంచారని అన్నారు. అలాగే బీడీ ప్యాకర్లకు ప్రస్తుతం ఉన్న వేతనంపై నెలకు రూ" 3650, బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులకు రూ" 1700 పెంచారని అన్నారు.

ప్రత్యేకంగా ఎంఎస్ లంగర్ బీడీ కంపెనీ యాజమాన్యంతో జరిగిన చర్చల్లో బీడీ కట్టలకు బుర్ర లు (బాక్స్) పెట్టె కార్మికులకు నెలకు రూ" 1600 పెంచుకోవడం జరిగిందన్నారు. కార్మికుల పక్షాన తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, (బిఎల్ టీయూ) పోరాడి వేతనాలు పెంపుకు కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ లంగర్ బీడీ సెంటర్ ప్యాకర్లు డి. రాజు, పద్మ, లావణ్య, జ్యోతి, దేశాయి బీడి కంపెనీ ప్యాకర్లు మల్లేష్, సిద్దిరాములు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

**దుద్దెడలో సంబరాలు.**

బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, బుర్ర కార్మికులకు వేతనాలు పెరిగిన సందర్భంగా సిద్దిపేట్ జిల్లా, దుద్దెడా ఠాకూర్ సౌదేకర్ బీడీ సెంటర్ లో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. ఆంజనేయులు, సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, దుద్దెడా ఠాకూర్ సౌదేకర్ బీడీ ప్యాకర్లు దర్మేంద్రర్, కిష్టయ్య, మల్లేశం, కనకయ్య పాల్గొన్నారు.

# ఇది మోడీ కుటుంబ సభ్యుల గెలుపు.

**- ఎంపీ. ధర్మపురి అరవింద్.**



**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, జూన్ 4:**



నిజమాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండవ పర్యాయం తన గెలుపు మోడీ కుటుంబ సభ్యుల విజయంగా భావిస్తున్నానని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ హాల్ వద్ద అరవింద్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీ మద్దతుగా నిలబడ్డారని అన్నారు. దేశంలో మూడోసారి ప్రధాన మంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్నారు.

భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో రెండోసారి గెలిపించిన ప్రజల ఆశలను తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే దన్ పాల్, పార్టీ శ్రేణుల అభినందనలు.**

నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడిగా రెండవ పర్యాయం ఎన్నికల్లో విజయం సాధించిన ధర్మపురి అరవింద్ ను అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ, బీజేపీ పార్టీ శ్రేణులు అభినందలు తెలిపారు. ప్రజల సహకారం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషికి కృతజ్ఞతలు తెలిపారు.




## నా హృదయం ఉప్పొంగుతోంది: పవన్ విజయంపై చిరంజీవి ఆనందం



తన సోదరుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయంపై ప్రముఖ నటుడు చిరంజీవి స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఆనందం వ్యక్తంచేశారు. మరోవైపు, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కు చిరు శుభాకాంక్షలు తెలిపారు."డియర్ కల్యాణ్ బాబు.. ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను తగ్గావని ఎవరు అనుకున్నా.. అది ప్రజలని నెగ్గించటానికే అని నిరూపించావ్. నిన్ను చూస్తుంటే ఓ అన్నగా గర్వంగా వుంది. నువ్వు 'గేమ్ ఛేంజర్' మాత్రమే కాదు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' కూడా అని అందరూ నిన్ను కొనియాడుతుంటే నా హృదయం ఉప్పొంగుతోంది. నీ కృషి, నీ త్యాగం, నీ ధ్యేయం, నీ సత్యం జనం కోసమే. ఈ అద్భుతమైన ప్రజా తీర్పు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల సంక్షేమం కోసం, నీ కలల్ని, నువ్వు ఏర్పరుచుకున్న లక్ష్యాల్ని నిజం చేసే దిశలో నిన్ను నడిపిస్తుందని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తూ, శుభాభినందనలు. నువ్వు ప్రారంభించే ఈ కొత్త అధ్యాయంలో నీకు శుభం కలగాలని, విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు.

# కంగువా తరవాత పూజాతో సూర్య మరో సినిమా



త్వరలో 'కంగువా'తో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు తమిళ కథానాయకుడు సూర్య. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్న ఆయన.. తన 44వ చిత్రం కోసం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజుతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. పూజా హెగ్డే కథానాయిక. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను పంచుకుంది చిత్రబృందం. 'లైట్స్, కెమెరా, యాక్షన్.. 'సూర్య 44' ప్రయాణం ప్రారంభమైంద'ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో సూర్య సరికొత్త లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. లవ్ అండ్ వార్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుంది. జోజు జార్జ్, జయరామ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# బాలయ్య, చిరుల కొత్త సినిమాలపై ఆసక్తి




ఒకవైపు కొత్త సినిమాల విడుదలలు... మరోవైపు కొత్త కలయికల ప్రకటనలతోనూ చిత్రసీమ ఎప్పుడూ సందడిగా కనిపించేది. కానీ కొన్ని నెలలుగా స్తబ్దత నెలకొంది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా విడుదలలు లేక వేసవి సీజన్ తుడిచి పెట్టుకుపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత మళ్లీ చిత్రసీమలో మునుపటి వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కొత్త సినిమాల విడుదలలు ఊపందుకున్నాయి. వారం వారం మూడు సినిమాలొస్తున్నాయి. ఈ నెలలోనే 'కల్కి 2898 ఎ.డి' రాబోతోంది. కొత్త సినిమాల ప్రకటనలకీ రంగం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేడుకలో పాల్గొన్న అగ్ర కథానాయకుడు బాలకృష్ణ 'మాది ఓ కాంబినేషన్ ఉంది, త్వరలోనే ప్రకటిస్తామ'ని చెప్పారు. 'విశ్వంభర' చిత్రీకరణతో బిజీగా గడుపుతున్న మరో అగ్ర నటుడు చిరంజీవి నుంచీ ఓ కొత్త ప్రకటన వెలువడే అవకాశాలున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. మోహన్‌రాజా దర్శకత్వంలో, చిరంజీవి కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయి. బి.వి.ఎస్.రవి కథని సిద్ధం చేశారు.

## అవను రిలేషన్‌షిప్‌లోనే ఉన్నా కృతిశెట్టి కొంటె సమాధానం




తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా?

రిలేషన్‌షిప్‌లో ఉన్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్‌లోనే ఉన్నా' అని సూటిగా సమాధాన మిచ్చేసింది. 'ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబోయేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.



## మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నా: పూజా హెగ్డే


మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.



## యాక్షన్ థ్రిల్లర్‌గా వాట్ ద ఫిష్

అదితి, జాన్సన్, హరినాథ్ పొలిచెర్లా, సుస్మితా ఛటర్జీ, సత్య ముఖ్య పాత్రలు పోషించిన ఈచిత్రం 'వాట్ ది ఫిష్'. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో విశాల్ బెజవాడ నిర్మించారు. 'ఇదొక యూనిక్ యాక్షన్ థ్రిల్లర్, హిలేరియస్ ఎంటర్‌టైనర్. ఇటీవల విడుదల చేసిన నిహారిక కొణిదెల, వెన్నెల కిశోర్ ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.' అని దర్శక నిర్మాతలు చెప్పారు. వివిధ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్రానికి శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తున్నారు.

## ఇకపై మరింత కష్టపడతానంటున్న సమంత



నటిగా దక్షిణాదిలోని అగ్రతారల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు సమంత. ఇటీవలే ఆమె మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఐఎండీబీ ఇటీవలే 'గత దశాబ్దంలో ఎక్కువ మంది చూసిన భారతీయ సెలబ్రిటీల జాబితా'పై సర్వే నిర్వహించింది. ఇందులో సమంతకు 13వ స్థానం లభించింది. ఈ విషయంపై ఆమె స్పందించారు. 'నటిగా ఇలాంటి గుర్తింపు తెచ్చుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది నా కృషికి, అదృష్టానికి తగిన ప్రతిఫలం. ఇండస్ట్రీలో ఇన్నేళ్లు ఎలా గడిచాయో తెలియట్లేదు. కెరీర్‌ను ఇప్పుడిప్పుడే మొదలుపెడ్తున్నట్టు ఉంది. వరుస సినిమాల్లో నటించేందుకు అద్భుతమైన పాత్రలు వస్తున్నాయి. ఇకపై తాను నటించే ప్రతీ సినిమాలో అభిమానుల కోసం రెట్టింపు కష్టపడతా' అని చెప్పారు. కాగా, ఈ జాబితాలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెలి అగ్రస్థానంలో నిలువగా.. షారుక్ ఖాన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్, ఆలియా భట్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. దక్షిణాది నుంచి తమన్నా, నయనతార 16, 18వ స్థానంలో నిలిచారు.